# ఊహాలందు

"అత్త య్యగారూ    అని పిలుస్తూ, లోపలికి ప్రవేశించిన ఆ అమ్మాయి వైపు విస్తుపోతూ చూశాడు రవి

కలా? నిజమా! అనుకొని కళ్ళు నులుముకొని మరీ చూశాడు

నిజమే! అందుకు నిదర్శనంగా ఆ అమ్మాయి చిన్నగా ఓ చిరునవ్వు పెదాలు దాటకుండా విసిరి అక్కడ్నుంచి అమ్మ వున్న వంటగదిలోకి మాయమై పోయింది

ప్రతి రోజూ అతను ఆఫీసు నుండి వచ్చే సమయంలో చేతిలో పుస్తకాలతో ఒద్దికగా ఉమెన్స్ కాలేజీ నుండి తాపీగా నడుస్తూ వచ్చే ఆ అమ్మాయి

తన అమోఘమైన రూపలావణ్యంతో ప్రతిరాత్రీ అతని కళ్ళ మీదకు నిద్ర రానీయకుండా చేస్తున్న ఆ అమ్మాయి

రోడ్డు మీద వెళ్తూ వెళ్తూ ఒక్కసారే కళ్ళు పైకెత్తి చూసి ఆ కళ్ళతోనే చిలిపిగా పలుకరింపుగా నవ్వే ఆ అమ్మాయి ఇలా ఒక్కసారిగా ఇంటిలోనే దర్శన మివ్వడం తన తల్లిని అత్తయ్యగారూ! అంటూ ఎలవడం చిత్రంగా తోచాయి రవికి

అందంగా మనోహరంగా అంతకంటే ఎక్కువ వినయంగా కనిఎంచే ఆమె చిరునామా కనుక్కోవాలని చాలా రోజుల క్రిందట ఆమెకు తెలీకుండా ఆమె వెన్నంటి వెళ్ళిన సంగతి గుర్తుకు వచ్చిందా క్షణాన అతనికి

ఆ రోజు రవి కనుక్కున్న దాని ప్రకారమైతే- ఆ అమ్మాయి ఇల్లు ఆఫీషియల్ కోలనీ ప్రక్క వీదిలో మరి

ఎంతో కాలంగా పరిచయ మున్నట్టుగా తనింటికి రావడం అమ్మను అలా సంబోదించి పిలవడం ఎలా సాధ్యం?

బహుశా తనే పొరపాటు పడ్డాడా?

ఆలోచనల్లో మునిగి పోయిన రవి తల్లి పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాడు

కాఫీ తీసుకోరా రవీ! ఇందాకటి నుంచీ ఎలుస్తున్నా పలక్కుండా అలా పరద్యానంగా ఉన్నావేంటి? అడిగారు సీతమ్మగారు

తల్లి చేతిలో కప్పు అందు కుంటూ అబ్బే! ఏం లేదమ్మా అదిసరే ఇందాక మనింటికి నీ కోసం వచ్చిందే ఎవరమ్మా ఆ అమ్మాయి? ఎటువంటి కుతూహలాన్ని ముఖంలో కనిపించ నీయకుండా జాగ్రత్త పడుతూ ప్రశ్నించాడు


ఆ అమ్మాయా? నీకు తెలీదుకదూ! నిన్న మనింటి ప్రక్క వాటాలో బ్యాంకాఫీసరు గారు దిగార్రా ఆయన కూతురే ఈ పిల్ల పేరు సుజాతట! బలే చలాకీ అయిన అమ్మాయిలే వచ్చిన రోజునుండే నన్ను అత్తయ్యగారని మీ నాన్నగారిని అంకుల్ అని వరస కలిపేసింది కాలేజీలో బి కామ్ ఫైనలియర్ చదూతోంది వాళ్ళింట్లో ఆ అమ్మాయి ఒక్కర్తే ఆడపిల్ల వాళ్ళన్నయ్య విశాఖపట్నంలో మెడిసన్ చదూతున్నాడు

అవసరమైన దానికంటే ఎక్కువ సమాచారాన్ని తల్లి నుండి సేకరించుకొని త్రాగడం పూర్తి చేసిన కాఫీ గ్లాసును ఆమె కందించి లేచాడు

నేనలా బయటకు వెళ్ళొస్తానమ్మా!



## యస్.కె. నాగేశ్వరరావు



చెప్పి స్కూటర్ బయటకు తీసి పక్కింటి వైపు ఓ చూపు పారేశాడు

అంతవరకూ బయటనే నిల్చొని రవి ఇంటి గుమ్మం వంకే చూస్తూ నిరీక్షిస్తున్న ఆ అమ్మాయి రవి బయటకు రాగానే చిన్నగానవ్వి మెరుపులా మాయమైంది

అబ్బ! ఈ అమ్మాయి రూపమేకాదు నవ్వుకూడా అందమైనదే

అంతేకాదు ఆమె పేరు సుజాత, సు జాత! మరీ మరీ అందంగా వుంది అనుకుంటూ స్కూటర్‌ను పార్కు వైపు నడిపించేడు రవి

★ ★ ★ ★ ★

కొన్ని కొన్ని కలయికలు మహా విచిత్రంగా జరుగుతాయి

అప్పటికి వారం రోజులు గడిచిన తర్వాత ఒకరోజు

రవి పేరెంట్స్ బంధువుల ఇంట్లో పెళ్ళికని వెళ్ళిన నాటి సాయంత్రం

అత్తయ్యగారూ! అని ప్రవేశించిన సుజాతను అద్భుతాన్ని చూస్తున్నట్టు చూశాడు రవి

అప్పుడే ఆఫీసు నుంచి వచ్చి ఫ్రెష్‌గా స్నానం ముగించి సొంతంగా తయారు చేసుకున్న కాఫీని మెల్లగా సిప్ చేస్తున్న అతడ్ని చూసి బిడియంగా ఆగిపోయింది సుజాత

ఆకాశం రంగు వోణీ సిందూరం కలరు పరికిణీలో ముద్దుగా మోహనంగా ఉన్న బుట్ట బొమ్మలా నింగి నుండి నేలకు దిగిన హరివిల్లులా మలయ మారుత సంకేతం వినిన వన మయూరంలా కనిపించిందాక్షణంలో సుజాత రవికి!

ఇద్దరి మధ్యా ఏకాంతం చిక్కగా పరుచుకొంది



# ఈ కాలం ఆడపిల్ల

ప్రతిరోజూ రోడ్డు మీద కనిపించి ఆ రోజు ఇంట్లో అగుపించి నిత్యం రాత్రి కలల్లో బులిపించి వెర్రెక్కిస్తున్న ఆ అందం కళ్ళముందు పోతపోసినట్లు పువ్వుల రాశి పోసినట్లు నీదే ఆలస్య మన్నట్లు కవ్విస్తుంటే

మాటలు చేతలు కనీసం ఊపిరి తీసుకోవడం కూడా మరిచిపోయాడతను

అత్తయ్యగారు ఇంట్లో లేరాండీ? తలవొంచుకొని నిల్చున్న చోటే కాలి బొటనవ్రేలును నేలమీద రాస్తూ చిన్నగా అడిగిందా అమ్మాయి

లేరు ఉదయాన్నే బంధువు ఇంట్లో పెళ్ళికని వెళ్ళారు నాలుగు రోజులుగ్గానీ రారు గొంతు పెగిల్చి చెప్పాడు రవి

అరరే నిన్న రాత్రే ఆమె నాకు చెప్పారు రేపు వూరెళుతున్నామని నామతిమండ మరిచిపోయి ప్రొద్దుటు నుంచీ కనిపించలేదేమిటి చెప్మా అని వచ్చేశాను మిమ్మల్ని డిస్ట్రబ్ చేసినందుకు సారీ అండీ! మెల్లగా చెప్పి వెనుదిరిగింది సుజాత

అయ్యో! అమూల్యమైన అవకాశం వచ్చినట్టే వచ్చి జారిపోతూందే! ఎలా? ఎలా? కలవరపడ్డాడు రవి

సుజాతగారూ! వన్ మినిట్

ఆగింది సుజాత తలతిప్పి అతని వైపు ఎందుకన్నట్టు ప్రశ్నార్థకంగా చూసింది ఆ కళ్ళల్లో ఉన్న కొంటెతనం వెయ్యి క్యాండిల్ బల్బులా వెలుగుతోంది ఆమె పెదవులపై చిరునవ్వు మందాకినీ నదిలా పరవళ్ళు తొక్కుతోంది

మీ మీ తో కొద్దిగా మాట్లాడాలి!

జీవితంలో ఎన్నడూ ఆడపిల్లతో అటువంటి ఏకాంతాన్ని ఎరుగక అతని గుండె అదురుతోంది గొంతు తడబడుతోంది కూడా అయినా దొరకక దొరకక దొరికిన అవకాశాన్ని వృధాగా జారవిడుచుకో బుద్ధేయలేదు రవికి

నాతో మాట్లాడాలా? ఏమిటీ మాట్లాడతండి? అంటూ దగ్గరకు వచ్చిన సుజాతతో మీరు నాకు రోజూ కాలేజీ నుంచి వస్తూ కనిపించే చిరునవ్వులు కురిపించే ఆ అమ్మాయే కదూ!

అన్నాడు రవి

అతని సందేహానికి విస్తుపోయింది ఆ అమ్మాయి

ఆ అమ్మాయి వదనం వంకే చూస్తున్న రవికి అందులో తనపై జాలి లాంటి భావం కనిపించడంతో అలాంటి ప్రశ్న వేసినందుకు సిగ్గుపడ్డాడు

చ చ అదేంప్రశ్న! వెదవ ప్రశ్న!

సుజాత పకపకా నవ్వుతూ–

చూడండి సార్! మీకు దృష్టిదోషం ఉందేమో! ఒకసారి కళ్ళ డాక్టర్ని కన్సల్ట్ చేయడం మంచిది అంది

కళ్ళ డాక్టర్నా! ఖంగు తిన్నాడు రవి

మరి! ఆరోజు మీ ఇంట్లోకి వచ్చిన నన్ను గుర్తుపట్టేసి నా గురించి మీ అమ్మగారి దగ్గర ఎంక్వయిరీ చేసేసిన మీరు మళ్ళీ ఇలా నువ్వు నువ్వేనా? ఆనవ్వు నీదేనా? అని అడగడంలో ఏమన్నా అర్థం ఉందా?

మళ్ళీ నవ్వింది

అబ్బ ఎంత అందంగా నవ్వుతారండీ మీరు!

ఏదో మాట్లాడాలని నన్ను ఆపి ఇదా మీరు చెప్పేది? సర్లెండి నాకూ ఇంట్లో పనుంది వస్తా

సారీ సారీ! వెళ్ళిపోకండి ప్లీజ్! నాకు ఆడపిల్లలో ఇలా ఒంటరిగా మాట్లాడ్డం అలవాటు లేదు అందుకే నా మనసులో మాట సూటిగా సరిగ్గా చెప్పలేక పోతున్నాను


ఈ సారి మరింత హృద్యంగా నవ్వింది సుజాత

ఆ నవ్వులలో జారి పడుతున్న ముత్యాలను క్రిందపడకుండా ఆర్తితో దోసిలిపడుతున్న రవి వంక ఆరాధనగా చూసింది

ఆ సంగతి నేను అర్థం చేసుకున్నాను లెండి! లేకపోతే నన్ను మనసులోనే ఆరాదిస్తూ నాపై ప్రేమను పెంచుకుంటూ నా ఇంటి ఎడ్రస్ సైతం కనుక్కున్న మీరు మీ ఇంటి ప్రక్కకు వచ్చినా సరే కనీసం ఈ ఏకాంత క్షణంలో కూడా చెప్పలేక పోతున్నారంటే మీరెంత పప్పు సుద్దో తెలుస్తూంది!

అరే నా మనసులో అభిప్రాయాలన్నీ అద్దంలో చూసినట్టు చెప్పేశారే! కానీ ఆఖర్నన్న మాట అదే పప్పుసుద్ద అది మాత్రం బాగాలేదు

మరేంటండీ! మిమ్మల్నే వలచిన ఓ



# తెలుగు వాడికిష్టం 'కారం'

సగటు తెలుగువాడికి
ఇష్టం కారం అందుకే
వాడి తత్వం సురేకారం!

అన్ని కాలాల్లోను తెనుగు
వాడి కిష్టమైన కాలం ఎండాకాలం
సూర్యుడెంత చండప్రచండంగా
రాజుతున్నా తెలుగువాడు
వాణ్ణింతవసరు లెఖ్క చెయ్యడు!

పందెంవేస మరీ పచ్చి
మిరపకాయ బజ్జీలు తింటాడు
ఎఖ్ఖని వూటలూరే
ఆవకాయ తల తాకట్టు
పెట్టయినా సరేపెట్టితీరుతాడు

దేశం మొత్తంమీద జనాలకి
మామిడికాయంటే
రసం పీల్చుకుని టెంక
పారేసే తియ్యనిపండు
కాని మన తెలుగుబాబుకి
మాత్రం ఆ టెంకే ముఖ్యం!

టెంక మామిడి కాయని
ముక్కలుగా కోస తెనుగువాడు
నిప్పులు వెదజల్లే ఎర్రని
వెల్లుల్లి ఆవకాయ
నిల్వ ఎచ్చుడి గూననిండా
పెట్టించుకుంటాడు –
ఆంధ్రుడు మహాబో జనప్రియుడు కదా!

ఉప్పు సేర్రూపాయైపోయినా
ఆవాలు లెక్కపెట్టి అమ్మినా
తెనుగువాడు కాబూలీ అప్పు
చేసైనా పెడతాడు ఆవకాయ!
ఏ దేశమేగినా ఎందుకో
తలదూర్చినా తెనుగుబాబు
అక్కడి కా ఎండ గొడుగు
పట్టినా పట్టకపోయినా
అక్కడి వేషంమాత్రం
చక్కగా వేసుకుంటాడు
ఎక్కడి కా బాష అక్కడి
వారికన్న మిన్నగా దంచుతాడు
మనవాడు మహానటుడు!

దీన్నిమించిన కల్చర్
మరొకటుంది మనవాడికి
దాన్నిమాత్రం ఒగడు
అమెరికాలో వున్నా
ఆఫ్రికాకి వెళ్ళినా
మలేశియాకు వెళ్తున్నా
మంగళూరు రైలెక్కినా
ఓ నసాదో జాడీడో
ఆవకాయ మాత్రం తెచ్చుకుంటాడు!
అది అందరికి వడించి
అది బేఖుగ్గా వుందని
అందరూ లొట్టలువేస్తుంటే
మురిసపోతాడు!
అదే అసలుస లు
తెనుగువాడి కల్చర్!
ఎవరైనా మెచ్చుకుంటే
బోర్లాపడ్డాడు బోలు
బాగా మునిగి పోతాడు!!

– వీరాజీ

అందమైన అమ్మాయి మీరు ధైర్యం చేయకపోయినా మీ కోసం ఎలాగయినా మిమ్మల్నే పెళ్ళాడాలన్న ధ్యేయంతో ఆడపిల్లయినా తెగించి ఇంటి ప్రక్కనే దిగి మీ అమ్మా నాన్నలను అత్తయ్యా మామయ్యా గార్లంటూ వరసలు కలిపి పిలిచినా మీ మట్టి బుర్రకు అర్థం కాలేదంటే మీరు పప్పుసుద్ద కాక మరేమవుతారు?!

నాకయితే అదే పేరు తట్టింది కాదు వేరే పేరుందంటే చెప్పండి! అలాగే అంటాను

ఆ అమ్మాయి వాక్చాతుర్యానికి చిలిపితనానికి అన్నింటినీ మించే ఆ తెగువకు అప్రతిభుడైపోయాడు రవి

ఎంత అద్భుతంగా ప్లాన్ చేసింది ఆడపిల్లయినా మగవాడిగా తను తీసుకోవాల్సిన చొరవను తనే తీసుకొంది హేట్సాఫ్! మనసులోనే అభినందించాడు

ఐలవ్ యు సుజాత!

ఐ టూ రవీ!

మా వాళ్ళు రాగానే మన సంగతి చెబుతాను

నేనెప్పుడో మా పేరెంట్స్‌తో చెప్పేశాను అంది సుజాత

వ్వాట్ ! ఆశ్చర్యంగా అన్నాడు రవి

ఎస్! మీ కళ్ళలో నా పట్ల ఇష్టం గ్రహించాక నాన్నగారితో ఈ సంగతి చెప్పి మనం కలుసుకోవడం మాట్లాడుకోవడం ఎట్‌లీస్ట్ ఒకరి పట్ల ఒకరి ప్రేమను కాగితాల ద్వారా నైనా వ్యక్తం చేసుకోకుండానే మీ మౌనప్రేమ బలంపై నమ్మకంతో మిమ్మల్నే చేసుకుంటానని అనుమతి సంపాదించాను

అందుకే మీ పక్కింటి అమ్మాయిగా వచ్చాను మీ మనసూ తెలుసుకున్నాను ఇక మీదే ఆలస్యం ఇంత వరకూ నేను మీ పాత్ర తీసుకున్నాను ఇకనైనా మీరు నిజంగా మగాడి ననిపించుకొంటే సరి! లేదంటారా? ఇలాగే మీరూ నేనూ ముసలాళ్ళమై పోవడం ఖాయం

సిగ్గుతో బుగ్గలో కెంపులు మెరియగా చెబుతూ ఆగిపోయింది

నో నో అలా జరగదు నువ్వే చూస్తావుగా!

అంతవరకూ దూరంగా ఉన్న రవి ఒక్కసారిగా ఆమెను దగ్గరకు లాక్కొని రెండు చేతుల్తో చుట్టేశాడు

ఎన్నో యుగాల ఎడబాటును ఒక్కసారిగా దూరం చేసుకుంటున్నట్టుగా అతను ఆర్తిగా ఆమెను గుండెలకు హత్తుకున్నాడు

అబ్బా! నెమ్మదీ! మీరు పప్పుసుద్ద కాదని ఒప్పుకుంటున్నాగా!

వసంతగాలిలా తనను చుట్టేసిన రవిలో మృదువుగా వొదిగిపోతూ అతని చెవిలో మెల్లగా గొణిగింది సుజాత ●